GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 102 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 19-12-2024 | పేజీలు : 3

## ముంబయి తీరంలో మునిగిన ఫెర్రీ


**- 13 మంది మృతి**
**- 101 మంది సేఫ్**



**టీ మీడియా,డిసెంబర్ 18,ముంబయి** తీరంలో బుధవారం పడవ ప్రమాదం జరిగింది. గేట్ వే ఆఫ్ ఇండియా నుంచి ఎలిఫెంటా ద్వీపానికి ప్రయాణికులతో వెళ్తోన్న ఫెర్రీ మునిగిపోయింది. ఈ ప్రమాదంలో 13 మంది మృతి చెందారని, 101 మందిని కాపాడినట్లు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ వెల్లడించారు.కాగా, ఈ ఘటన ఫెర్రీని స్పీడ్ బోటు ఢీకొనడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో మరికొందరి ఆచూకీ లభ్యం కాలేదని, వారికోసం గాలింపు కొనసాగుతోందని దేవేంద్ర ఫడణవీస్లిపారుసమాచారం అందుకున్న వెంటనే స్పందించిన నేవీ, కోస్టు గార్డు బృందాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. నేవికి చెందిన 11 బోట్లు, మెరైన్ పోలీసులకు చెందిన మూడు బోట్లు, కోస్టు గార్డు చెందిన బోటు రంగంలోకి దిగాయని రక్షణ శాఖ అధికారులు తెలిపారు. నాలుగు హెలికాప్టర్లు కూడా గాలింపు చర్యల్లో పాల్గొంటున్నాయని చెప్పారు. జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు సిబ్బంది, స్థానిక మత్స్యకారులు కూడా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ప్రమాద సమయంలో ఫెర్రీలో దాదాపు 80 మంది ప్రయాణికులతో పాటు ఐదుగురు సిబ్బంది ఉన్నట్లు సమాచారం.

## శాసనసభలో..
# భూభారతి బిల్లు

- ప్రవేశ పెట్టిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- ధరణి పోర్టల్‌తో కొత్త సమస్యలు తలెత్తాయ్
- మరింత సులభంగా కమతాల గుర్తింపు





**టి మీడియా, డిసెంబరు 18,హైదరాబాద్ బ్యూరో :** శాసనసభలో భూభారతి బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశ పెట్టారు. రాష్ట్రంలో ఉన్న భూ సమస్యల పరిష్కృతం కోసం ఈ బిల్లును తీసుకువచ్చామని తెలిపారు. బిల్లును ప్రవేశపెడుతూ, ఈరోజు చరిత్రాత్మక, రాష్ట్ర ప్రగతికి బాటలు వేసే రోజన్నారు. భూమి పేదరికాన్ని దూరం చేసి ఆత్మగౌరవంతో జీవించేలా చేస్తుందని, గ్రామాల్లో భూమి ప్రధాన జీవనాధారం అని మంత్రి పేర్కొన్నారు. కష్టజీవులను కంటికి రెప్పలా
చ ూ స ు క ు నే
బాధ్యత

ప్రభుత్వాలదని వివరించారు. 1971లో తెచ్చిన ఆర్‌వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు మనుగడలో ఉందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే ప్రజలకు భద్రత, భరోసా అని అన్నారు. ఇందిరమ్మను ఇప్పటికీ ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూస్తున్నారని తెలిపారు. గతంలో తెచ్చిన ధరణి పోర్టల్‌తో కొత్త సమస్యలు తలెత్తాయని ఆరోపించారు.
కొత్త చట్టంలో భూదార్ అంశాన్ని చేర్చాం. ప్రతి రైతుకు భూదార్ కోడ్ అంశంపై కొత్త చట్టంలో ఉంది. గతంలో ప్రతి గ్రామంలో జమాబందీ జరిగేది. గతంలో 23 వేల మంది వీఆర్‌వోలు ఉండేవారు. ఒక్క కలం పోటుతో వీఆర్‌వో వ్యవస్థను రూపుమాపారు. గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చారు. ఏటా జమాబందీ చేపట్టే అంశాన్ని కొత్త చట్టంలో పొందుపరిచాం. ల్యాండ్ ట్రైబ్యునల్ పునర్నిర్మాణంపై కొత్త చట్టంలో ఉంది. సీసీఎల్‌ఏ ద్వారా ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై చట్టంలో ఉంది." – పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి

### నూతన ఆర్వోఆర్ చట్టం రూపురేఖలు ?

నాడు అన్న మాటలను నిజం చేస్తూ : రాష్ట్ర ప్రజలకు ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని హామీ ఇచ్చామని అనుకున్నట్లుగానే చేస్తున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. ముసాయిదా బిల్లును 40రోజులు వెబ్‌సైట్‌లో ఉంచామని తెలిపారు. ఎమ్మెల్యేలు, మేధావులు ఇచ్చిన అంశాలను డ్రాఫ్ట్‌లో పెట్టామన్నా ఆయన 33 కలెక్టరేట్లలో ఒకరోజు చర్చ కూడా పెట్టారాని వివరించారు. 18 రాష్ట్రాల్లో ఆర్ఓఆర్ చట్టాలు పరిశీలించి భూభారతి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. గతంలో అర్ధరాత్రి ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చారని ఆ పోర్టల్ కారణంగా 4 నెలలు రిజిస్ట్రేషన్లు జరగలేదని గుర్తుచేశారు. బేషజాలకు పోయి ధరణిని మార్చడం లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్ రద్దు చేస్తున్నామని దాన్ని బంగాళాఖాతంలో వేస్తామంటే ప్రజలు కాంగ్రెస్‌ను ఆశీర్వదించారని చెప్పారు.

### ఆరు మాడ్యూల్స్? :

గతంలో ధరణిలో 33 మాడ్యూల్స్ ఉండేవి. భూభారతిని ఆరు మాడ్యూల్స్‌తో ప్రక్షాళన చేస్తున్నాం. ధరణి పోర్టల్‌లో ఆస్తుల వివరాలు చూసుకునే పరిస్థితి లేదు. కొల్లగొట్టిన భూములను సీక్రెట్ లాకర్ ధరణిలో పొందుపర్చారు

#### వివరాలు అన్నీ ఉంచుతాం

చరిత్రాత్మక, రాష్ట్ర ప్రగతికి బాటలు వేసే రోజన్నారు. భూమి పేదరికాన్ని దూరం చేసి ఆత్మగౌరవంతో జీవించేలా చేస్తుందని, గ్రామాల్లో భూమి ప్రధాన జీవనాధారం అని మంత్రి పేర్కొన్నారు. కష్టజీవులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలదని వివరించారు. 1971లో తెచ్చిన ఆర్‌వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు మనుగడలో ఉందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే ప్రజలకు భద్రత, భరోసా అని అన్నారు. ఇందిరమ్మను ఇప్పటికీ ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూస్తున్నారని తెలిపారు. గతంలో తెచ్చిన ధరణి పోర్టల్‌తో కొత్త సమస్యలు తలెత్తాయని ఆరోపించారు.కొత్త చట్టంలో భూదార్ అంశాన్ని చేర్చాం. ప్రతి రైతుకు భూదార్ కోడ్ అంశంపై కొత్త చట్టంలో ఉంది. గతంలో ప్రతి గ్రామంలో జమాబందీ జరిగేది. గతంలో 23 వేల మంది వీఆర్‌వోలు ఉండేవారు. ఒక్క కలం పోటుతో వీఆర్‌వో వ్యవస్థను రూపుమాపారు. గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చారు. ఏటా జమాబందీ చేపట్టే అంశాన్ని కొత్త చట్టంలో పొందుపరిచాం. ల్యాండ్ ట్రైబ్యునల్ పునర్నిర్మాణంపై కొత్త చట్టంలో ఉంది. సీసీఎల్‌ఏ ద్వారా ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై చట్టంలో ఉంది.

మరింత సులభంగా కమతాల గుర్తింపు

రాష్ట్రంలో మరోమారు అధికార యంత్రాంగం భూదస్త్రాల ప్రక్షాళన చేపట్టనుంది. ప్రతి కమతానికి 'భూధార్' సంఖ్యను కేటాయించేందుకు దస్త్రాల పరిశీలన తప్పనిసరి కానుంది. రాష్ట్రంలో కొత్త ఆర్ఓఆర్-2024 చట్టం తెచ్చేందుకు ఇటీవలే రెవెన్యూశాఖ కార్యాచరణ ప్రారంభించి ముసాయిదా విడుదలచేసింది. ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం చట్టాన్ని రూపొందించి అమల్లోకి తీసుకురానున్నారు. ప్రతి భూదస్త్రానికి పక్కాగా గుర్తింపు తీసుకురావాలన్నదే 'భూధార్'ప్రధాన లక్ష్యం. కేంద్రప్రభుత్వ పథకంలో భాగంగా అన్ని రాష్ట్రాలు అమలుచేస్తున్న ఆ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుంది. ఐతే తాత్కాలిక, శాశ్వత అనే రెండు పద్ధతులను అనుసరిస్తోంది. ప్రతి పౌరుడికీ 'ఆధార్' కేటాయించినట్లే దేశంలోని ప్రతి కమతానికీ ఒక విశిష్ట సంఖ్యను కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. ఇదే భూధార్. దీనివల్ల ఆస్తులకు రికార్డు ఉంటుంది.

### ప్రయోజనాలివే :

భూధార్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సాయం, హక్కులపరంగా గుర్తింపు వంటివి లభిస్తాయి. వ్యవసాయ భూముల మాదిరిగా వ్యవసాయేతర స్థలాలకి ప్రత్యేక నంబరు కేటాయిస్తారు. రాష్ట్రంలో భూధార్ ప్రాజెక్టుని ముందు తాత్కాలికంగా అమలుచేయనున్నట్లు రెవెన్యూ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు భూసమస్యలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయడానికి 'భూధార్'కేటాయింపు తోడ్పడుతుందని రెవెన్యూ అధికారులు అంచనా వేస్తున్నారు.
ఈ వివరాలు తెలుసుకోవచ్చు
భూదస్త్రాల ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. తొలుత సేత్వార్, ఖాస్రా తదితర మాతృదస్త్రాలు

మిగతా 3లో..

## కలలో కూడా అంబేద్కర్‌ను అవమానించని పార్టీ మాది



**కావాలనే కాంగ్రెస్ దుష్ప్రచారం'**

- తన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించిందన్న అమిత్


**టి మీడియా, డిసెంబరు 18, ఢిల్లీ:**రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌పై తాను అనుచిత వ్యాఖ్యలు చేశానంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా . కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌కు, రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఎదురుదాడికి దిగారు. అంతేకాకుండా కాంగ్రెస్ నేతలు రాజ్యాంగ విలువలను ఉల్లంఘించారని ఆరోపించారు. పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి తాను చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించదని, ఆయనను ఎప్పటికీ, కనీసం కలలోనూ అవమానించనలేని పార్టీ నుంచి వచ్చినట్లు పేర్కొన్నారు. ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈమేరకు స్పష్టత ఇచ్చారు.

**'అంబేద్కర్‌పై గౌరవం ఉంటే అమిత్ షాను తొలగించాలి'**

అమిత్ షా ప్రెస్‌మీట్‌కు కాసేపటి ముందు మీడియాతో మాట్లాడారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే. అంబేద్కర్‌పై ప్రధాని మోదీకి గౌరవముంటే తక్షణం అమిత్ షాను పదవి నుంచి తొలిగించాలని డిమాండ్ చేశారు. అమిత్ షాను సమర్థిస్తూ మోదీ ట్వీట్లు చేయడాన్ని ఖర్గే తప్పుబట్టారు. అమిత్ షా ఏం చెప్పరో టీవీల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా దేశం మొత్తం చూసిందన్నారు. ఆయన మాటలు కేవలం మనుస్మృతిలో మాత్రమే ఉంటాయని విమర్శించారు. అలాంటి వాటిని అంబేద్కర్ ఎప్పుడూ సమర్థించలేదన్నారుఇలాంటి సిద్ధాంతాన్ని అంబేద్కర్ చెప్పలేదు. స్వర్గం, నరకం గురించి ఎప్పుడూ మాట్లాడలేదు. అలాంటి మాటలను హోంమంత్రి మాట్లాడితే మోదీ ఆయన్ను సమర్థించేందుకు ఆరు ట్వీట్లు చేశారు. అంత అవసరమేంటి? బాబాసాహెబ్ గురించి తప్పు మాట్లాడితే మీరు ఆయన్ను(అమిత్ షాను) కేబినెట్ నుంచి తొలిగించాలి. కొనసాగించకూడదు. కానీ ఇద్దరూ మంచి మిత్రులు. అందుకే ఒకరి పాపాలను మరొకరు సమర్థించుకుంటున్నారు' అని మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు.

## చీకటి చరిత్రను బట్టబయలు చేశారు

**- వాళ్లవన్నీ డర్టీ ట్రిక్స్**
**-ప్రధాని నరేంద్ర మోదీ**





**టి మీడియా, డిసెంబరు 18, ఢిల్లీ:**రాజ్యసభలో అంబేద్కర్‌పై అమిత్ షా కీలక వ్యాఖ్యలు– తీవ్రంగా తప్పుపట్టిన కాంగ్రెస్– అమిత్ షా వ్యాఖ్యలను సమర్థించిన మోదీ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ప్రధాని నరేంద్ర మోదీ సమర్థించారు. అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్ చీకటి చరిత్రను అమిత్ షా బహిర్గతం చేశారని, దీంతో హస్తం పార్టీ ఉలిక్కిపడిందని బుధవారం ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కొన్నేళ్లపాటు దేశంలో అధికారంలో ఉన్నప్పటికీ ఎస్?సీ, ఎస్టీల సాధికారత కోసం ఏమీ చేయలేదని ఆరోపించారు. మంగళవారం రాజ్యాంగంపై చర్చ సందర్భంగా బీఆర్ అంబేద్కర్‌ను అవమానించేలా అమిత్ షా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ ఆరోపిస్తున్న నేపథ్యంలో ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ క్రమంలో హస్తం పార్టీపై విమర్శలు గుప్పించారు.

"అంబేద్కర్‌ను అవమానించిన, ఎస్సీ, ఎస్టీ వర్గాలను విస్మరించిన కాంగ్రెస్ చీకటి చరిత్రను పార్లమెంట్ వేదికగా అమిత్ షా బట్టబయలు చేశారు. ఆయన చెప్పిన వాస్తవాలను చూసి కాంగ్రెస్ ఉలిక్కిపడింది. అందుకే పాపం వారు ఇప్పుడు నాటకాలాడుతున్నారు. ప్రజలకు నిజమేంటో తెలుసు. అంబేద్కర్‌ను లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ రెండుసార్లు ఓడిపోయేలా చేసింది. నెహ్రూ ఆయనకు వ్యతిరేకంగా ఎన్నికల్లో ప్రచారం చేశారు. అలాగే బాబా సాహెబ్‌కు భారతరత్న ఇచ్చేందుకు కాంగ్రెస్ నిరాకరించింది. అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో పెట్టడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించింది."
౦ నరేంద్ర మోదీ, భారత ప్రధాని

**'ఆ పార్టీవి డర్టీ ట్రిక్స్'**

అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి, ఎస్సీ, ఎస్టీలను కించపరచడానికి రాజవంశం నేతృత్వంలోని ఒక పార్టీ ప్రతి డర్టీ ట్రిక్స్ ఎలా చేస్తుందో దేశ ప్రజలు పదేపదే చూస్తున్నారని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు వ్యాప్తి చేసే అబద్ధాలు వారి పరిపాలనలోని ఆకృత్యాలను దాచగలవని భావిస్తున్నారని, అందుకే ప్రజలు వారిని తీవ్రంగా తప్పుపడుతున్నారని ఎద్దేవా చేశారు.గత దశాబ్ద కాలంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసింది. 25 కోట్ల మందిని పేదరికం నుంచి విముక్తి చేశాం. అలాగే ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేశాం. స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఉజ్వల యోజన వంటి కార్యక్రమాలను గత పదేళ్లలో చేపట్టాం. పేద, అట్టడుగు వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాం. అంబేద్కర్‌తో అనుబంధం ఉన్న ఐదు ప్రసిద్ధ ప్రదేశాలైన పంచతీర్థాన్ని అభివృద్ధి చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేసింది. దశాబ్దాలుగా చైత్ర భూమికి సంబంధించిన సమస్య పెండింగ్‌లో ఉంది. మా ప్రభుత్వం సమస్యను పరిష్కరించింది. అంతేకాదు నేను స్వయంగా అక్కడ ప్రార్థనకు వెళ్లాను. " అని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## జమిలి ఎన్నికలపై 31మందితో జేపీసీ

- కమిటీ సభ్యురాలిగా ప్రియాంక



**టి మీడియా, డిసెంబరు 18, ఢిల్లీ: :** జమిలి ఎన్నికల బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపేందుకు ప్రభుత్వం సిద్ధమైన వేళ జేపీసీలో తమ తరఫు నుంచి ప్రాతినిధ్యం వహించే సభ్యుల పేర్లను పార్టీలు ఖరారు చేస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ పేరును ప్రతిపాదించినట్లుగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రియాంకతో పాటు మనీష్ తివారీ, సుఖ్‌దేవ్ భగత్, రణదీప్ సూర్జేవాలా పేర్లను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లు సమాచారం. బీజేపీ నుంచి ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, నిశికాంత్ దుబే పేర్లను ప్యానెల్ సభ్యులుగా నిర్ణయించినట్లు తెలుస్తోంది.మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ కూడా జేపీసీకి ఇద్దరి పేర్లను ప్రతిపాదించినట్లు సమాచారం. లోక్‌సభ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ, రాజ్యసభ సభ్యుడు సాకేత్ గోఖలే పేర్లను జేపీసీకి పంపనున్నట్లు టీఎంసీ వర్గాలు తెలిపాయి. శివసేనకు చెంది శ్రీకాంత్ శిందే, జేడీయూ నుంచి సంజయ్ ఝా, డీఎంకే తరఫున టీఎం సెల్వగణపతి, పీ విల్సన్ ఉన్నారు.

బిల్లుపై అధ్యయనం చేయడానికి కమిటీలో 31మంది ఎంపీలు ఉంటారని, అందులో లోక్?సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10మంది ఉండనున్నట్లు సమాచారం. విపక్షాల తీవ్ర వ్యతిరేకత మధ్య లోక్‌సభ, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే రెండు బిల్లులను కేంద్రం మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. వాటిని జేపీసీకి పంపాలంటే ముందు లోక్‌సభ తీర్మానం చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత జేపీసీని స్పీకర్ ఏర్పాటు చేస్తారు.మంగళవారం జమిలి బిల్లును లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవడంపై విపక్ష సభ్యులు ఓటింగ్ కోరారు. ఇందుకు అంగీకరించిన స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్ నిర్వహించారు. 360 మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో, మరికొందరు బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేశారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటు వేశారు. దీనితో జమిలి ఎన్నికల బిల్లులు ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ ఆమోదం లభించినట్లు అయ్యింది. ఈ బిల్లుపై ఎన్?డీఏ మిత్ర పక్షాలు పూర్తి మద్దతును ప్రకటించాయి. కానీ కాంగ్రెస్ సహా విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పూర్తి స్థాయిలో చర్చ జరిగేందుకు వీలుగా ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించారు.

## ప్రజల వైపా? అదానీ వైపా?

- కేసీఆర్, బీఆర్ఎస్ వైఖరేంటో చెప్పాలి

**-సీఎం రేవంత్ రెడ్డి**
**-టీపీసీసీ ఆధ్వర్యంలో 'చలో రాజ్‌భవన్**



**టి మీడియా, డిసెంబరు 18,హైదరాబాద్ బ్యూరో :**అదానీపై మాజీ సీఎం కేసీఆర్, బీఆర్?ఎస్ పార్టీ వైఖరి ఏంటో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తన వైఖరి ఏమిటో చెప్పకుండా కాంగ్రెస్ పార్టీని అవహేళన చేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. అదానీ అవినీతి అక్రమాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడానికి బీజేపీ చర్యలు తీసుకోకపోవడానికి నిరసనగా దేశవ్యాప్తంగా ఏఐసీసీ చలో రాజ్‌భవన్‌కుపిలుపునిచ్చింది. రోడ్డుపైనే బైఠాయించిన సీఎం రాజ్‌భవన్‌కు దగ్గరలోనే పోలీసులు నిలుపుదల చేయడంతో అక్కడే బైఠాయించి ప్లకార్డులు పట్టుకుని అదానీకి, ప్రధానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని సీఎం రేవంత్ రెడ్డి తప్పుబట్టారు. అదానీ అవినీతి, అక్రమాలపై అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ అభియోగాలు మోపినప్పుడు జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయడానికి ఇబ్బంది ఏంటని
రేవంత్
ె ం డ ి ్డ
ప్రశ్నించారు.మణిపూర్ గత కొంతకాలంగా అల్లర్లతో అట్టుడికిపోతోంది. ప్రధాని ఎందుకు ఆ రాష్ట్రాన్ని సందర్శించి శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి చర్యలు తీసుకోవడం లేదు. బీజేపీతో, బీఆర్?ఎస్? చీకటి ఒప్పందంలో భాగంగానే అదానీపై స్పందించడం లేదు. అరెస్టుల నుంచి తప్పించుకునేందుకు బీఆర్ఎస్ బీజేపీకి లొంగిపోయింది. అందుకే అదానీపై బీఆర్?ఎస్ మాట్లాడటం లేదు. పార్లమెంట్‌లో బీఆర్?ఎస్? విధానం ఏంటో చెప్పాలి. బీఆర్ఎస్ పార్టీ ప్రజల వైపా? అదానీ వైపా? చెప్పాలి" అని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. **బీఆర్ఎస్ వైఖరి చెప్పాలి? :** ఇక్కడ కాంగ్రెస్‌ను విమర్శించడం కాదని, అదానీపై, జేపీసీపై బీఆర్ఎస్ వైఖరేంటో ఎంపీలతో లేఖ రాయించాలని డిమాండ్ చేశారు. మోదీ, కేసీఆర్ వేర్వేరు కాదని, వారిద్దరూ నాణేనికి బొమ్మాబొరుసు లాంటి వారని విమర్శించారు. బీఆర్?ఎస్? జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తే శాసన సభలో తీర్మానం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సీఎం వెల్లడించారు. దేశాన్ని దోచుకున్న అదానీపై జేపీసీ వేయడానికి ప్రధాని ఎందుకు సిద్ధంగా లేరని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అదానీతో లాలూచీ ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద కూడా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో ఈరోజు నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి రాజ్‌భవన్ వరకు జరిగిన ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ దీపాదాస్ మున్షీ, మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాజ్‌భవన్ ముట్టడిలో భాగంగా నెక్లెస్ రోడ్డు ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి ర్యాలీగా వెళ్లిన సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షులు తదితరులు రాజ్‌భవన్ వద్ద రోడ్డుపైనే బైఠాయించారు.

## బీజేపీతో దేశం ముక్కలు

- రాజ్యాంగాన్ని విధ్వంసం చేసే కుట్ర

**సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు,**



**టీ మీడియా,డిసెంబర్ 18సత్తుపల్లి(ఖమ్మం ):** బీజేపీ దేశాన్ని ముక్కలు చేసే శక్తి... కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరిచి విధ్వంసం చేసే కుట్ర చేస్తోందని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ఆరోపించారు. కార్పొరేట్ శక్తుల కోసమే నాలుగు లేబర్ కోడ్ లు, మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకువచ్చిందని అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ మోరంపూడి పుల్లారావు నగర్, కొండపల్లి దుర్గాదేవి ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి రాఘవులు ప్రసంగించారు. దేశ సమైక్యతకు బీజేపీ ముప్పు పరిణమించింది అన్నారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. దీనివల్ల ఏక పార్టీ పాలన వస్తుందని, దేశ రాష్ట్రాల్లో ఒకే పార్టీ.. అదీ బీజేపీ మాత్రమే ఉండేలా కుట్ర చేస్తుందని చెప్పారు. ఒకే ఎన్నిక విధానం వల్ల ప్రాంతీయ పార్టీల మనుగడకు

మిగతా 3లో..

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, డిసెంబర్ 18, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లాలో క్యాన్సర్ అనుమానిత మహిళలకు హైదారాబాద్ లోని ప్రముఖ యం.ఎన్. జె క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ పి మహేష్, సన చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు సురభి సత్తయ్య, సురభి నర్సమ్మ లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.





ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం కోట్ల రూపాయల విలువ చేసే మామోగ్రమి యంత్రాలను ఈరోజు జిల్లాకు తీసుకురావడం జరిగిందన్నారు. మున్సిపల్ పారిశుధ్య మహిళా సిబ్బంది, ఇతర గ్రామాల్లోని క్యాన్సర్ అనుమానిత మహిళలను 102 వాహనం ద్వారా ఇక్కడికి తీసుకురావడం జరిగిందని అందరూ క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదే విధంగా బి.పి. షుగర్, టి.బి వంటి పరీక్షలు సైతం ఈరోజు ఇక్కడే ఉచితంగా నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పి. మహేష్ వనపర్తి జిల్లాకు ఖరీదైన వైద్య పరికరాలు తెచ్చి ఉచితంగా క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించినందుకు యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యానికి, సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురభి సత్తయ్య మాట్లాడుతూ సన చారిటబుల్ ట్రస్ట్ అనేది తన నలుగురి కుటుంబ సభ్యుల పేర్లతో సత్తయ్య, ఆదర్శ్, నర్సమ్మ, అభిలాష్ పెట్టడం జరిగిందని తెలియజేశారు.

సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యురాలు, ఆదాయపు పన్ను శాఖ ప్రధాన కమిషనర్ సురభి నర్సమ్మ మాట్లాడుతూ మహిళలు కుటుంబం పై పెట్టే దృష్టి తన ఆరోగ్యం పై పెట్టరని అందువల్ల ఆరోగ్యం క్షీణించాక బాధ పడుతూ ఉంటారన్నారు. తన తల్లి క్యాన్సర్ వ్యాధితో 1996 లో మరణించిందని, అందుకే మహిళలకు ఆరోగ్య పరంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో సన చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, కలక్టర్ సతీమణి డా. నిపున్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పి. కృష్ణ, యం.ఎన్.జే హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, డా. రామచంద్ర రావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి

**టీ మీడియా, డిసెంబర్ 18, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆదర్శ సురభి తో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు.వివిధ రోడ్ల పనులు విద్యాశాఖలకు సంబంధించిన పనులు, పూర్తి కాకుండా ఆగిపోయిన పనులు దెవలప్మెంట్ చేయాల్సిన పనులు, పనులు పూర్తయి వాడకంలోకి తేకుండా దుర్వినియోగంగా ఉన్న బిల్డింగ్ ల గురించి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్ తో కలవడం జరిగింది.దారుణంగా హత్య గావించబడిన లక్ష్మీపల్లి శ్రీధర్ రెడ్డి కేసులో ఈనాటికీ ఎలాంటి పురోగతి లేదు. పెద్దగడ గ్రామ నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ గోదాం నుండి వేల టన్నుల ధాన్యం బస్తాలు దొంగిలించ బడిన అట్టి కేసు విషయంలో ఇప్పటికీ పురోగతి లేదు. ఇప్పటికైనా తగు చర్యలు చేపట్ట వలసిందిగా విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ దృష్టికి తెచ్చిన విషయాలు మే 23 , 2024 తేదీన లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి అనే రైతును (బీఆర్ఎస్ నాయకుడు) తాను నిద్రిస్తున్నటువంటి స్థలంలో రాత్రి పూట అతి దారుణంగా ఆయనను నరికి చంపడం జరిగింది. మరణించిన వ్యక్తి తల్లిదండ్రులు పోలీసులకు పిర్యాదు చేయగా, ఒక రోజంతా ఫిర్యాదును స్వీకరించకుండా తాత్సారం చేయడంతో పాటు, పోలీసులు చెప్పిన కోణంలోనే ఫిర్యాదును రాసి ఇవ్వాలని చెప్పి పట్టుబట్టి రాయించుకోవడం జరిగింది. ఆ తదుపరి అట్టి కేసు ఎఫ్ఐఆర్ 64/2024 యు/ఎస్ 302 అర్ /డబ్ల్యు 34 ఐపిసి నేరస్థులను పట్టుకోలేదు. అతను కేవలం బీఆర్ఎస్ నాయకుడు అయిన కారణంగానే అధికార పార్టీ పెద్దల అండదండలతో జరిగిన నేరం అయినందునే, ఉద్దేశపూర్వకంగానే పోలీసు యంత్రాంగం తాత్సారం చేస్తున్నది. ప్రారంభంలో కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం కూడా కొందరు పెద్దలు చేశారు. అధికారంలో ఉన్న పెద్దల అండతో నేరస్తులను పోలీసులు ఏమీ చేయడం లేదు. మరి రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు బీఆర్ఎస్, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ మనోగతాన్ని వివిధ అంశాలపై సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడితే, వారి ప్రాథమిక హక్కులు కాలరాసే విధంగా చీటికి మాటికీ పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. ఒక దారుణమైన హత్య జరిగితే దాని మీద స్పందించడానికి చేతకాదా? వీలు లేదా ? గత ప్రభుత్వంలో కీలకమంత్రిగా పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఏదో రకంగా కేసులో ఇరికించి అరెస్టు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం బహిరంగంగానే పూనుకుంటున్నది. చట్టం అమలు జరిగేటప్పుడు, విచారణ జరిగేటప్పుడు చట్టం దృష్టిలో అధికార పార్టీకి, విపక్ష పార్టీలకు ఏదైనా విభజన ఉన్నదా ? కిందిస్థాయి ఇన్స్ పెక్టర్ నుండి డీజీపీ దాకా, నియోజకవర్గ నాయకుల నుండి మొదలు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వరకు అందరమూ కలిశాము విజ్ఞప్తులు చేశాం. మీరు జిల్లా మెజిస్ట్రేట్ అయినందున మీరైనా ఈ కేసు విషయంలో చొరవ చూపుతారని ఆశిస్తున్నాం. అదే విధంగా సాక్షాత్తు ఈ జిల్లా మంత్రి ప్రాతినిధ్యం వహించేటువంటి, తన స్వగ్రామం అయినటువంటి చిన్నంబావి మండలం పెద్దగడ గ్రామంలో ప్రభుత్వం నిలువ ఉంచిన వడ్లను కొందరు దొంగిలించడం జరిగింది. పత్రికలలో దీనిపై పుంకాను, పుంఖాలుగా కథనాలు వచ్చాయి. కానీ ఈ రోజు వరకు ఆ కేసు విషయంలో నిర్దిష్టమైన పురోగతి లేదు. ప్రజలకు వ్యవస్థల మీద విశ్వాసం సన్నగిల్లుతున్నది. అఖిల భారత సర్వీసులకు చెందిన మీలాంటి వారైనా చొరవ చూపుతారన్న చిరు ఆశతో ఈ విజ్ఞాపన పత్రం మీకు అందజేయడం జరుగుతున్నది అని మాజీ మంత్రి తెలిపారు.



# ఆకల మరణం చెందడం బాధాకరం

## జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. రాజేంద్ర ప్రసాద్ యాదవ్

**టీ మీడియా, డిసెంబర్ 18, వనపర్తి బ్యూరో :** శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన బొడ్రాతి ధర్మరాజు నాయుడు నిన్న అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్లో మృతిచెందినారు.ఇట్టి విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల్ మాజీ జెడ్పిటిసి సభ్యులు కాంగ్రెస్ నాయకులు బుధవారం ఉదయం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి. చిన్న వయసులో ఆకల మరణం చెందడం చాలా బాధాకరమని కుటుంబ సభ్యుల వారిని ఓదారుస్తూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బి. కుమ్మరి గోవిందు, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్, మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యాయామంకు వీలుగా అభివృద్ధి చేయాలి

**టీ మీడియా, డిసెంబర్ 18, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలోని నల్ల చెరువును పట్టణ ప్రజలకు నడక, వ్యాయామం చేసుకునేందుకు వీలుగా అభివృద్ధి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం ఉదయం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, మున్సిపల్ అధికారులతో కలిసి నల్ల చెరువును సందర్శించారు.

పట్టణ ప్రజలకు, ఉదయం, సాయంత్రం కాలి నడక, వ్యాయామం చేసుకునే విధంగా కట్టను అభివృద్ధి చేయాలని అందుకు అవసరమైన డి.పి.ఆర్.ను సిద్ధం చేసి ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

బ్రిడ్జి పై నుండి భారీ వాహనాలు నడవకుండా గేట్ పెట్టాలని సూచించారు. ప్రజలు నడకతో పాటు వ్యాయామం చేసుకునే విధంగా ఓపెన్ జిమ్, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆట వస్తువులు, రెండు దిక్కుల అందమైన మొక్కలు వంటివి ఆభివృద్ధి చేయాలని సూచించారు.



అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ మహేష్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, వైస్ చైర్మన్ కృష్ణ, మున్సిపల్ డి. ఈ యునస్, ఏ. ఈ తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.



# మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మండల కమిటీ

**టీ మీడియా, డిసెంబర్ 18, దేవరకద్ర :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల కేంద్రంలో కౌకుంట్ల మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. ఈ ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రూపు రాజకీయాల వల్ల టిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా నష్టపోయిందని, ఇప్పుడు మన కార్యకర్తలు వాట్సాప్ గ్రూపులలో ఏదైనా పెట్టిన కేసులు వేసి బెదిరిస్తున్నారని, ఇది పిరికిపందల చర్య అని ఆయన అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఇంకా 14 చెక్ డ్యాములు పెండింగ్ లో ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ ఒకే సంవత్సరంలో ఒక లక్ష 25 వేల కోట్ల అప్పు చేసిందని, దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది అని ఆరు గ్యారెంటీలు కూడా అన్ని సగం సగం చేశారని రాబోయే లోకల్ ఎలక్షన్ లో ఇంటింటికి తిరిగి ప్రజలకు తేది తెలియ చెప్పాలని, దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు నన్ను రెండుసార్లుగా ఎమ్మెల్యే చేశారని, ప్రజల కొరకు ఇంకా పోరాటం చేస్తానని, ప్రజలకు కేసీఆర్ పై గాని పార్టీపై గాని ఇంకా ప్రేమ పోలేదని, పార్టీలు మార్చే వారిని నమోదు అని, కౌకుంట్ల కొత్త మండలం కాబట్టి కమిటీ వేస్తున్నామని టిఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షునిగా చందు గౌడ్, యూత్ మండల అధ్యక్షుడిగా దాసరపల్లి రాఘవేందర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గా వంశీని ఎన్నుకున్నారు కార్యక్రమంలో కౌకుంట్ల, చిన్న చింతకుంట దేవరకద్ర మండలంలోని సీనియర్ నాయకులు,, గ్రామాల బీఆర్ఎస్అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగం సాధించిన యువకుడిని సన్మానించిన

## ౹మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 18, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణానికి చెందిన నరేష్ కుమార్ యాదవ్, గ్రూప్ ఫోర్ ఫలితాల్లో వనపర్తి జిల్లా మొదటి ర్యాంకు సాధించడం జరిగింది. నరేష్ కుమార్ యాదవ్ కు జూనియర్ అకౌంటెంట్ పోస్ట్ కు సెలెక్ట్ అవడం జరిగింది . అందుకు గాను బుధవారం మాజీ మంత్రి నివాసంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శాలువా కప్పి సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు . మాజీ మంత్రి వారి వెంట ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ ఇమ్రాన్, డేగ మహేశ్వర్ రెడ్డి చిట్యాల రాము, శ్రీకర్ చింటూ, ముని కుమార్, అల్లిమ్, తదితరులు పాల్గొన్నారు



# కళాశాల యాభై సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

## ౹-ఆహ్వాన కమిటీ అధ్యక్షులు సతీష్ యాదవ్

**టీ మీడియా, డిసెంబర్ 18, వనపర్తి బ్యూరో :** వనపర్తి డిగ్రీ కళాశాలలో 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఈనెల 22 వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుపబడును.ఈ ఉత్సవాలకు ఉదయం కాలేజీలో చదివి ఐఏఎస్ ఐపీఎస్ అయిన ఆహ్వానితులు హాజరవుతారు. అలాగే సాయంత్రం ఎంపీ మల్లు రవి , ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, పూర్వపు అధ్యాపకులు, నాన్ టీచింగ్ అధ్యాపకులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. కావున 1974 నుండి 2024 వరకు పూర్వపు విద్యార్థిని, విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు అందరూ సకాలంలో పాల్గొనాలని పత్రికా ముఖంగా ఆహ్వానిస్తున్నాము అని ఆహ్వాన కమిటీ అధ్యక్షులు సతీష్ యాదవ్ తెలిపారు. స్థలం: డిగ్రీ కళాశాల భవనం గోపాల్పేట రోడ్డు నర్సింగాయపల్లె శివారు, వనపర్తి.

# మున్సిపల్ కార్మికుడు కుటుంబాన్ని పరామర్శించిన

## ౹ మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు

**టీ మీడియా, డిసెంబర్ 18, వనపర్తి బ్యూరో :** కొల్లాపూర్ మున్సిపాలిటీలో మంగళవారం అనారోగ్యంతో మరణించిన మున్సిపల్ కార్మికుడు నిరంజన్ కు పూలమాల వేసి నివాళులు అర్పించి నిరంజన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్. రహీం పాష ,కాంగ్రెస్ నాయకుడు ఖాదర్ బాష, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కుక్కల దాడిలో గొర్రెపిల్లలు మృతి

**టీ మీడియా, డిసెంబర్ 18,ఎండపల్లి :** ఎండపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన సంకటి మల్లయ్య గొర్రెలు విధి కుక్కల దాడిలో మృత్యువాత పడ్డాయి. మల్లయ్య గొర్రెల కోసం నిర్మించుకున్న రేకుల షెడ్డులో 20 గొర్రె పిల్లల ఉన్నాయని ఎవరు లేని సమయంలో మద్యాహ్నం గొర్రె పిల్లలపైన కుక్కులు విచక్షణ రహితంగా దాడి చేసి చంపేశాయి అని. చనిపోయిన గొర్రెలను చూసి యజమాని బోరున ఏడ్చాడు. విషయం తెలుసుకున్న పశు వైద్యాధికారిని శ్రీప్రియ తాజా మాజీ సర్పంచ్ గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి బాధితున్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# ప్రారంభమైన సీఎం కప్ హాకీ టోర్నమెంట్

**టీ మీడియా, డిసెంబరు 18, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణ%శీ%లో డాక్టర్ బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి హాకీ టోర్నమెంట్ లో వనపర్తి నియోజకవర్గ కంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ హాకీ క్రీడాకారుని గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి గా నేడు ప్రజల మన్నలను పొందుతున్నమంటే హాకీ క్రీడా ఈ క్రీడాప్రాంగణం నాకు చాలా నేర్పించాయని క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరక మానసిక అభివృద్ధి ఉంటుంది.క్రీడలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించవచ్చు. గెలిచినా వారు గెలుపు ను ఆశ్వాదిస్తే ఓడిపోయిన వారు అనుభవం తిరిగి ప్రయత్ని%శీ%చే మెలుకువలు క్రీడలు నేర్పుతాయని మరియు ఆరోగ్య వంతులు గా ఉండవచ్చని భావిస్తున్నానని ప్రతి ఉన్నత మైన వ్యక్తి ఉదయాన్నే ఈ క్రీడా ప్రాంగణ%శీ% నుంచి తన జీవిత ప్రయాణం ప్రారంభిస్థాడని నమ్ముతున్నాను. గ్రామీణ స్థాయిలో నుంచి క్రీడాకారులను యువత ప్రోత్సహించే%శీ%దు ముఖ్యమంత్రి చేస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయం. అధికారులు క్రీడాకారులకు ఎలాంటి లోటు పాటు లేకుండా సమన్వయ%శీ% తో క్రీడలు విజయవంతం చెయ్యాలని స్వయంగా సీఎం పేరు మీదనే ఈ క్రీడలను నిర్వహిస్తున్న%శీ%దున భాధ్యతయుతంగా విజయవంతం చేయాలని కోరారు.ప్రభుత్వా నికి విజ్ఞప్తి క్రీడలలో పాల్గొనె క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ అందజెస్తే క్రీడాకారులకు ఉపయోగకంగా ఉంటు%శీ%దని తెలిపారు.



# ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన,

## ౹-అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

**టీ మీడియా, డిసెంబర్ 18, వనపర్తి బ్యూరో :** మహిళలకు ఉచిత బస్సు పథకంతో రోడ్డున పడిన ఆటో వర్కర్స్ కార్మికుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ప్రతి ఆటో కార్మికుని కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు వారి జీవనోపాధి కొరకు మృతి కల్పిస్తామని సంవత్సరం క్రితం మాయ మాటలు చెప్పి ఇంతవరకు ఊసే ఎత్తని రేవంత్ రెడ్డి డిసెంబర్ 7వ తారీఖున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మికులు ఆటోలు బందు పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఆటో వర్కర్స్ నిరసన బందు కార్యక్రమానికి భయపడి వెంటనే ఆటో వర్కర్స్ యూనియన్ సంఘాలను పిలిపించి తొందరలోనే మీకు మీ న్యాయమైన కోరికలు తీస్తామని చెప్పి, నేటి వరకు ఏ కోరిక తీర్చలేదు అందుకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులైన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు ఆటో వర్కర్ కార్మికుల న్యాయమైన కోరికల కొరకు తాను మద్దతిస్తూ, ఆటో కార్మికుల న్యాయమైన కోరికలను మాట తప్పిన రేవంత్ రెడ్డి మాకు తక్షణమే 12 వేల రూపాయల భృతి కల్పించాలని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు ఈరోజు కొత్త బస్టాండ్ దగ్గర నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి తమ న్యాయమైన కోరికలు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తీర్చినందుకు బుధవారం ఉదయం 11 గంటలకు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక నాయకులు ఆట వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తాత రాములు, కార్యదర్శి జే, వెంకట రాములు, ట్రెజరర్ వెంకటేష్, బంగి శ్రీనివాసులు, ఏ యాదయ్య, ఎంఏ రావుఫ్, వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, గంధం పరంజ్యోతి, మున్సిపల్ కౌన్సిలర్లు, బండారు కృష్ణ, కంచె రవి, పెండ్యం నాగన్న యాదవ్, మున్సిపల్ కోఆప్షన్స్ సభ్యులు ఇమ్రాన్, టిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ రెడ్డి, డాక్టర్ డి దానియేలు, సోషల్ మీడియా అధ్యక్షులు సునీల్ వాల్మీకి, గొర్ల రామచందర్, మైనార్టీ నాయకులు అలీం, టిఆర్ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షులు చిట్యాల రాము, సూర్యవంశం రామస్వామి, సూర్యవంశం ముని కుమార్, సయ్యద్ ముద్దు సార్, వడ్డేమాన్ రవి, తోట శ్రీను, పాల్గొన్నారు.





# మృతుడి కటుంబానికి ఆర్థిక సహాయం

## ౹ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్

**టీ మీడియా, డిసెంబర్ 18, వనపర్తి బ్యూరో :** వనపర్తి మండలం, కాశింనగర్ ఎర్రగట్టు తాండకీ చెందిన మూడవత్ రాములు బుధవారం రోజున అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయాన్నీ గ్రామ యువకులు హనుమంతు నాయక్, నీలేష్ నాయక్,గోపాల్ నాయక్, రాము నాయక్, గోపాల్ నాయక్ గ్రామస్తులు వనపర్తి జిల్లా యువనాయకుడు శ్రీ ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ కి తెలియ పర్చగా వెంటనే స్పందించిన సాయి యాదవ్ మృతుడి కుటుంబానికి 5,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.







## లగచర్ల దాడి ఘటనలో

# నిందితులకు రిలీఫ్

## -24మందికి షరతులతో కూడిన బెయిల్

**టి మీడియా, డిసెంబరు 18,వికారాబాద్ :** జిల్లా లగచర్ల దాడి నిందితులకు భారీ ఊరట లభించింది. అధికారులపై దాడికి సంబంధించి జైల్లో ఉన్న నిందితులకు నాంపల్లి స్పెషల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాడి ఘటనలో %ూ%1గా ఉన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, కీలక నిందితుడిగా భావిస్తున్న సురేష్‌తోపాటు మొత్తం 24మందికి షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. పట్నం నరేందర్‌రెడ్డి 50వేలు, మిగతావారు 20వేలు చొప్పున షఉరిటీలు సమర్పించాలని స్పష్టం చేసింది. అలాగే.. మూడు నెలలపాటు ప్రతి బుధవారం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని పట్నం నరేందర్‌రెడ్డిని నాంపల్లి కోర్టు ఆదేశించింది.ఇక.. గత నెలలో వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో అధికారులపై గ్రామస్తులు చేయడం దేశ వ్యాప్తంగా ప్రకంపనలు రేపింది. లగచర్ల పరిధిలోని రోటిబండ తండాలో ఫార్మా కంపెనీ ఏర్పాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అధికారి వెంకట్‌రెడ్డితోపాటు పలు అధికారుల బృందం ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లింది. అయితే.. ప్రజాభిప్రాయ సేకరణకు అధికారులు ఒకచోట ఏర్పాట్లు చేస్తే.. గ్రామస్తుల విజ్ఞప్తితో కలెక్టర్ బృందం వేరే చోటకు వెళ్లాల్సి వచ్చింది. ఈ సమయంలో జిల్లా కలెక్టర్‌తోపాటు జిల్లా యంత్రాంగంపై గ్రామస్తులు మూకుమ్మడిగా దాడికి తెగబడ్డారు.

వాహనాలు దిగి సమావేశస్థలానికి చేరుకోగానే అధికారులపైకి దూసుకెళ్లారు ఫార్మా కంపెనీ బాధిత రైతులు, గ్రామస్తులు. కలెక్టర్‌తో పాటు అధికారులను తోసేస్తూ దురుసుగా వ్యవహరించడంతోపాటు.. వాహనాలపై విచక్షణారహితంగా దాడి చేయడంతో పలువురు అధికారులకు గాయాలయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో జరిగిన ఈ ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ప్రత్యేక కమిటీతో విచారణకు ఆదేశించి నిందితులను అరెస్ట్ చేయించింది. 24మంది నిందితులు నెల రోజులకు పైగా జైల్లో ఉన్నారు. ఇక, రాజకీయంగానూ లగచర్ల ఘటన తీవ్ర దుమారం సృష్టించింది.కొడంగల్‌లో ఫార్మా కంపెనీకి భూములు కేటాయింపును వ్యతిరేకిస్తూ.. అక్కడి రైతులు చేపట్టిన ఆందోళన, రాజకీయంగా దుమారం రేపుతోంది. లగిచర్లలో గ్రామసభ నిర్వహించేందుకు వెళ్లిన కలెక్టర్ సహా, పలువురు అధికారులపై కర్రలు, రాళ్లతో జరిగిన దాడి సంచలనం రేపింది. దీని వెనక బీఆర్ఎస్ హస్తం ఉందని అధికార కాంగ్రెస్ ఆరోపించింది. అయితే ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి పేరును ఏవన్ ముద్దాయిగా చార్జ్‌షీట్‌లో చేర్చారు.

# భూకబ్జాదారులపై కఠిన చర్యలు తప్పవు

**- మరోసారి హెచ్చరించిన రంగనాథ్**

**- త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్**



**టి మీడియా, డిసెంబరు 18,హైదరాబాద్ బ్యూరో :** పేదలను ముందు పెట్టి చక్రం తిప్పుతున్న భూకబ్జాదారులపై కఠిన చర్యలు తప్పవని తెలంగాణలో సంచలనం రేపుతున్న హైడ్రా మరోసారి హెచ్చరించింది. పాత్రధారులు, సూత్రధారులు ఎవరైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. జులై తర్వాత అనుమతి లేకుండా నిర్మించే కట్టడాలనే హైడ్రా కూల్చి వేస్తుందనే ప్రకటనతో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో స్పందించిన రంగనాథ్ ఇప్పటి వరకు హైడ్రా కూల్చివేతలకు సంబంధించిన సమగ్ర వివరణ ఇస్తూ ఆయా వివరాలను వెల్లడించారు. హైడ్రా రాక ముందు అనుమతి ఇచ్చిన ఏ కట్టడాలను కూల్చబోమని,లో అనుమతి లేకుండా కట్టిన ఎన్ కన్వెన్షన్ లాంటి వాటిని కూల్చక తప్పదని రంగనాథ్ పునరుద్ఘాటించారు. హైదరాబాద్ మహానగరంలో ప్రభుత్వ స్థలాలు, పార్కుల పరిరక్షణతోపాటు చెరువుల పునరుద్ధరణకు కృషి చేస్తోన్న హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తున్న వేళ కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా వెనక్కి తగ్గిందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ హైడ్రా పనితీరుపై సమగ్ర వివరాలను వెల్లడించారు. హైడ్రా రాక ముందు అనుమతి ఇచ్చిన ఏ కట్టడాలనూ కూల్చబోమని, అనుమతి లేకుండా కట్టిన నివాస గృహాలు జూలై 2024కి సిద్ధమై, వాటిలో నివాసం ఉంటే కూల్చబోదని రంగనాథ్ స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా కట్టిన ఎన్ కన్వెషన్ లాంటి వాణిజ్య, వ్యాపార కట్టడాలను మాత్రం కూల్చక తప్పదన్నారు. గతంలో అనుమతులు ఇచ్చి తరువాత రద్దు చేస్తే ఆ కట్టడాలు అక్రమకట్టడాలుగా పరిగణిస్తామని రంగనాథ్ స్పష్టం చేశారు. అలాగే అనుమతులు రద్దైనప్పటికీ నిర్మాణాలు జరుగుతున్న వాటిని కూడా అక్రమ కట్టడాలుగా పరిగణలోకి తీసుకోవాల్సి వస్తుందన్నారు.

**హైడ్రా వాళ్ల జోలికి వెళ్లదు**

మల్లంపేట కత్వా చెరువు, అమీర్ పూర్‌లో కూల్చివేతలు అక్రమ కట్టడాల కిందకే వస్తాయన్నారు. పేదలను ముందు పెట్టి వెనుక నుంచి చక్రం తిప్పుతున్న భూ కబ్జాదారులను ఉపేక్షించేది లేదని, చింతల్, గాజులరామారం, మాదాపూర్‌లోని సున్నం చెరువులో కూల్చివేతలు కబ్జాదారుల చేతుల్లో ఉన్నవేనని తెలిపారు. గడిచిన 5 నెలల్లో 12 చెరువుల్లోని అక్రమ నిర్మాణాలను కూల్చివేసి దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. 12 చెరువులలో పునరుద్దరణకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించామని, ప్రభుత్వ అనుమతులు వచ్చిన వెంటనే పనులు మొదలుపెట్టనున్నట్లు రంగనాథ్ వివరించారు. కూల్చిన మళ్లీ నిర్మాణాలు : సున్నం చెరువులో కూల్చివేతల తర్వాత కూడా కొంతమంది ప్రైవేటు వ్యక్తులు మళ్లీ నిర్మాణాలు చేపట్టారని, వాటన్నింటిని కూల్చివేసి రాబోయే రోజుల్లో ఆ చెరువుకు %ఖీూ% నిర్ధారించి పునరుద్ధరణ చర్యలు చేపడతామని రంగనాథ్ వివరించారు. ప్రభుత్వ దిశానిర్దేశం మేరకే హైడ్రా పని చేస్తుందని, వివిధ సందర్భాల్లో కోర్టులు ఇచ్చిన తీర్పునకు లోబడి హైడ్రా ముందుకెళ్తుందన్నారు. అలాగే హైడ్రాను బలోపేతం చేయడానికి ప్రభుత్వం పలు అధికారాలను కట్టబెట్టిందన్న ఆయన సాంకేతికంగా కూడా హైడ్రా మరింత బలంగా తయారవుతుందన్నారు. హైదరాబాద్‌లో చెరువులమార్కింగ్ ప్రక్రియ ఇప్పటికే హైడ్రా మొదలు పెట్టిందన్నారు. %ఖీూ% మార్కింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు రంగనాథ్ వివరించారు. 5 నెలల అనుభవాల నుంచి హైడ్రా అనేక అంశాలపై స్పష్టమైన వైఖరితో ముందుకెళ్తోందన్నారు. లోటుపాట్లు ఏమైనా ఉంటే వాటిని సవరించుకొని మరింత నిబద్ధతతో హైడ్రా పనిచేస్తోందని రంగనాథ్ స్పష్టం చేశారు.

ఆక్రమణలో ధనవంతులే ఎక్కువ హైడ్రాకు వస్తున్న ఫిర్యాదులపై కూడా రంగనాథ్ స్పందించారు. కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు తమ ప్రాధాన్యత ఉంటుందన్న రంగనాథ్ ప్రజలు పెద్ద ఎత్తున హైడ్రాపై నమ్మకంతో ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 5 వేలకుపైగా ఫిర్యాదులను హైడ్రా పరిష్కరించిందన్నారు. పలు ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటినింటిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే చర్యలు తీసుకుంటామని రంగనాథ్ తెలిపారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రంగనాథ్ ప్రకటించారు. భూ కబ్జాల వెనక ఉన్న పాత్రధారులు, సూత్రధారులపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పని రంగనాథ్ హెచ్చరించారు.

# శాసనసభలో.. భూభారతి బిల్లు



పరిశీలించి కమతాలను నిర్ధరించి భూధార్ సంఖ్యను కేటాయిస్తారని రెవెన్యూవర్గాలు చెబుతున్నాయి. సమగ్ర భూసర్వేకన్నా ముందు తాత్కాలిక భూధార్ కేటాయింపు చేపట్టే అవకాశాలున్నాయి. ఇకపై భూధార్ సంఖ్యను నమోదుచేస్తే ఆ రైతు, భూసమాచారం కనిపించనుంది. తద్వారా రుణాలు, రాయితీ, బీమా సహా ఇతరత్రా పథకాల అమలు సులువుగా మారనుంది. శాశ్వత భూధార్ సంఖ్య కేటాయింపునకు పూర్తిస్థాయి సర్వేచేసి అక్షాంశాలు, రేఖాంశాలతో హద్దులు గుర్తించనున్నారు. ఆబాదీ భూములకు కేంద్ర నిధులు వ్యవసాయ భూముల మాదిరిగానే గ్రామ కంఠం భూముల్లోని నివాస స్థలాలకు 'భూధార్ కేటాయించనున్నారు. అన్ని రాష్ట్రాల్లో భూధార్ కోసం కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. తెలంగాణలోనూ చేపట్టేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఆర్వోఆర్ చట్టంలో సెక్షన్లను జోడించింది. డ్రోన్ సర్వే చేపట్టి అధికారులు పక్కాగా రికార్డులు రూపొందించనున్నారు. ఆ స్థలాలకు విశిష్ట సంఖ్యను కేటాయించడం ద్వారా రుణాలు, తాకట్టు, క్రయవిక్రయాల సందర్భంగా యజమానులకు సులువుగా సేవలు అందనున్నాయి. భూధార్ కేటాయింపునకు భూ యజమానులకు పైసా ఖర్చు ఉండదు. తాత్కాలిక ప్రక్రియకు ప్రభుత్వం, శాశ్వత భూధార్‌కు కేంద్రం నిధులు భరిస్తాయి. భూధార్ ప్రక్రియ మొత్తం ముగియడానికి 8వందల కోట్ల వ్యయం అయ్యే అవకాశాలున్నాయని రెవెన్యూ చట్టాల నిపుణులు చెబుతున్నారు.

# శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అరవింద్



**టి మీడియా, డిసెంబరు 18,హైదరాబాద్ బ్యూరో :** సంధ్య థియేటర్ తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన శ్రీత ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన అల్లు అరవింద్ – హెల్త్ స్టేటస్‌పై డాక్టర్లను అడిగి తెలుసుకున్న సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్?లో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను అల్లు అర్జున్ తండ్రి అల్లు అరవింద్ పరామర్శించారు. అనంతరం ఆయన బాలుడి కుటుంబసభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. శ్రీతేజ్ హెల్త్ స్టేటస్‌పై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో పుష్ప–2 బెనిఫిట్ షో సందర్భంగా ఫేమస్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో శ్రీతేజ్ అనే బాలుడు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. గత 2 వారాలుగా కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పటికీ, అతడి ఆరోగ్యం కుదుటపడని విషయం విధితమేమెరుగైన చికిత్స అందిస్తున్నప్పటికీ శ్రీతేజ్ ఆరోగ్యం విషమంగానే ఉందని కిమ్స్ డాక్టర్లు విడుదల చేసిన హెల్త్ బులిటెన్‌లో పేర్కొన్నారు. ఐసీయూ (ఇంటెన్సివ్ కేర్ యూనిట్)లో వెంటిలేటర్‌పైనే ఉన్నాడని తెలిపారు. బాలుడి మెదడుకు ఆక్సిజన్ సరిగా అందటం లేదని వివరించారు. శ్రీతేజ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఆసుపత్రి వైద్యుల బృందం తెలిపింది. ప్రస్తుతం బాలుడికి ఆహారాన్ని ట్యూబ్ ద్వారా అందిస్తున్నట్లు వెల్లడించారు. అల్లు అరవింద్ కీలక వ్యాఖ్యలు : ఈ సందర్భంగా అల్లు అర్జున్ కిమ్స్ హాస్పిటల్‌కు రాకపోవడానికి గల కారణాలను ఆయన తండ్రి అల్లు అరవింద్ వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతితో ఆస్పత్రిలో తొక్కిసలాట బాధిత బాలుడు శ్రీతేజ్‌ను తాను చూసినట్లు చెప్పారు. అతను క్రమంగా కోలుకుంటున్నాడని వైద్యులు చెప్పారన్నారు. బాలుడు పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందని డాక్టర్ల ద్వారా తెలుసుకున్నట్లు తెలిపారు. శ్రీతేజ్ కోలుకునేంత వరకు ఎంతైనా ఆర్థికంగా సహాయం అందించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. శ్రీతేజ్ సంపూర్ణంగా ఆరోగ్యంతో తిరిగి రావడానికి ప్రభుత్వం సహకరిస్తామనడం అభినందనీయ అంశమని అన్నార. అల్లు అర్జున్ ఎందుకు రాలేదంటే : "అల్లు అర్జున్ హాస్పిటల్‌కు రాకపోవడానికి బలమైన కారణం ఉంది. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగిన మరుసటి రోజే అల్లు అర్జున్ హాస్పిటల్‌కు వెళ్లాలని అనుకున్నాడు. కిమ్స్ హాస్పిటల్ డాక్టర్లు వద్దని వారించడంతో ఆగిపోయాడు. కరెక్ట్‌గా అదే రోజు అల్లు అర్జున్‌పై కేసు నమోదైంది. మా న్యాయవాది నిరంజన్ రెడ్డి కూడా వెళ్లొద్దు, ఎవరితో మాట్లాడవద్దని అర్జున్‌కు గట్టిగా చెప్పారు. ఆ తర్వాత మేం రావడానికి అనేక నిబంధనలు అడ్డొచ్చాయి. బన్నీ బాధపడుతూ నన్ను వెళ్లి చూసి రమ్మన్నాడు. నేను ప్రభుత్వ అనుమతితో బాలుడు శ్రీతేజ్‌ను చూసి పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నా" అని అల్లు అరవింద్ చెప్పారు.

**కేసు కోర్టులో లేకుంటే కలిసేవాడిని :**

కేసు కోర్టులో కొనసాగుతున్నందున శ్రీతేజ్‌ను కలవలేకపోతున్నట్లు అల్లుఅర్జున్ ఇటీవల ఓ వీడియో విడుదల చేశారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి కిమ్స్ హస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ గురించి ఆందోళన చెందుతున్నట్లు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అతడిని కలవలేకపోతున్నా, వాళ్ల ఇంటికి వెళ్లలేకపోతున్నానంటూ తన బాధను వ్యక్తం చేశారు. త్వరలోనే వారి కుటుంబాన్ని కలిసి మాట్లాడి, ఆదుకుంటానని ఇచ్చిన మాటకి కట్టుబడి ఉంటానని అల్లు అర్జున్ తెలిపారు.

# వలస కూలీని బలి తీసుకున్న రూ.100 నోటు..

**టి మీడియా, డిసెంబరు 18,వరంగల్:** కూలీ పనుల్లో 100 రూపాయల వ్యత్యాసం ఓ వలస కార్మికుడి ప్రాణాలు మింగేసింది. లోకల్, నాన్ లోకల్ వార్ నేపథ్యంలో పొట్ట కూటి కోసం వలస వచ్చిన యువకుడిని అతి దారుణంగా చంపారు ఇద్దరు యువకులు. వరంగల్ జిల్లాలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రాంతంలోని ఎస్ ఆర్ ఆర్ తోటలో జరిగింది. బీహార్ రాష్ట్రానికి చెందిన దిల్‌కుష్ కుమార్ అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. అత్యంత దారుణంగా ఇద్దరు కూలీలు ఇనుప రాడ్లతో కొట్టి చంపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేపట్టరు. కూలీ పనుల్లో లోకల్ నాన్ లోకల్ అనే గొడవే ఈ హత్యకు కారణమని పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన దిల్ ఖుషి కుమార్ కొన్నేళ్ల క్రితం తన సోదరుడు దూల చంద్, పవన్ తో వరంగల్ నగరానికి వచ్చాడు. భవన నిర్మాణ రంగంలో కూలీగా పనిచేస్తున్నారు. వీళ్ళు వంద రూపాయలు తక్కువ కూలీకి పనిచేయడం వల్ల స్థానికులకు ఉపాధి దొరకడం లేదు. ఈ క్రమంలో దిల్ ఖుషి కుమార్‌కు స్థానికులైన ప్రశాంత్, నగేష్ అనే ఇద్దరితో తగాదాలు జరిగాయి. ఎక్కడి నుండో వచ్చి మాపై పెత్తనం చెలాయించడం ఏంటని భావించిన ఆ ఇద్దరు కూలీలు అతనితో గొడవపడ్డారు. తమతోపాటే సమానంగా పనిచేయాలని తక్కువ ధరకు పనిచేయవద్దని సూచించారుమాట మాట పెరగడంతో ఒంటరిగా ఉన్న దిల్ కుష్ కుమార్ పై దారుణానికి ఒడిగట్టారు. నిద్రిస్తున్న యువకుడి తలపై ఇనుప రాడ్డుతో కొట్టి దారుణ హత్యకు పాల్పడ్డారు. కూలీ పనుల్లో స్థానికులు స్థానికేతరులు అనే గొడవే వీరి మధ్య చిచ్చుపెట్టీ వంద రూపాయలు చివరకు ఓ నిండు ప్రాణం బలి తీసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, మృతదేహాన్ని పోస్ట్ మార్టమ్ నిమిత్తం తరలించి దర్యాప్తు చేపట్టారు.

# ప్రభుత్వంపై అనుచిత కామెంట్స్

## పోలీసుల రియాక్షన్



**టి మీడియా, డిసెంబరు 18,హైదరాబాద్ బ్యూరో :** అల్లు వారసుడిగా, మెగా అల్లుడిగా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారం ఇటు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది.. డిసెంబర్ 4న అల్లు అర్జున్ పుష్ప2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటన జరిగిన విషయం తెలిసిందే.. ఈ తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ కు తీవ్రగాయాలయ్యాయి.. ప్రస్తుతం బాలుడి పరిస్థితి విషమంగా ఉంది.. బాలుడు మృత్యువుతో పోరాడుతున్నట్లు పేర్కొంటారు.. కాగా.. ఈ ఘటనలో హైదరాబాద్ పోలీసులు చర్యలు ప్రారంభించారు.. డిసెంబర్ 13న అల్లు అర్జున్ ను అరెస్టు చేశారు.. అరెస్టు అనంతరం అర్జున్ మధ్యంతర బెయిల్ పై విడుదలయ్యారు..అయితే.. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన విషయంపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది.. అంతేకాకుండా పోలీసులకు కీలక ఆదేశాలిచ్చింది.. అసలు సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటకు కారణాలేంటి%?%? ఎవరు బాధ్యులు.. అన్న విషయాలపై తెలంగాణ పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు.. మరోవైపు ఈ ఘటనపై రాజకీయాలు కూడా వేడెక్కాయి.. సంధ్య థియేటర్ ఘటనలో వైఫల్యాలపై.. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడంపై రాజకీయ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అల్లు అర్జున్ అరెస్ట్‌ను విపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఒక్క కాంగ్రెస్ పార్టీ తప్పా.. మిగతా పార్టీలన్నీ బన్నీ అరెస్టును తప్పుబడుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ పోలీసులు సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన, అల్లు అర్జున్ అరెస్టు తర్వాత జరిగిన పరిణామాలపై దృష్టి సారించారు.. అల్లు అర్జున్ ను కావాలనే అరెస్టు చేశారని.. కొంతమంది తెలంగాణ ప్రభుత్వంపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.. అల్లు అర్జున్ అరెస్ట్ తరువాత సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టుల పెట్టిన వారిపై పోలీసులు 4 కేసులు నమోదు చేశారు.. తెలంగాణ ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి పై అభ్యంతరకరంగా అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు..పలువురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు.. నిందితుల పై ఐటి యాక్ట్ తో పాటు బి ఎన్ ఎస్ 352,353(1)(ఎ) సెక్షన్ ల కింద కేస్ నమోదు చేశారు.. దీనిపై విచారణ కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

# సీఎం డిప్యూటీ, సీఎం ముఖచిత్రాలతో నిరసన..




**టి మీడియా, డిసెంబరు 18,కామారెడ్డి:** సీఎం, డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రుల ముఖ చిత్రాలతో రోడ్డుపై బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చర్చల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘ నాయకులను పిలిచి మాకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. కామారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల 9వ రోజులో భాగంగా నేడు వినూత్న రీతిలో గత సంవత్సరం పిసిసి అధ్యక్ష హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయగానే నేను మిమ్మల్ని చర్చలకు పిలిచి మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సీతక్క, ( ధనసరి అనసూయ ) ముఖచిత్రాలను ధరించి నిరవధిక నిరసనను సమగ్ర శిక్ష ఉద్యోగులు తెలిపారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెను కొనసాగిస్తూనే ఉంటామని, బోధనేతర సిబ్బంది సమ్మెలో భాగస్వాములవుతామని మండలాల మద్దతు చేకురుతుందని హెచ్చరించారు. విద్యాశాఖ సమగ్ర శిక్షలో అంకితభావంతో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులం భావితరానికి బంగారు బాటలు వేస్తున్న మేము, అదే శాఖలో పనిచేస్తున్న కనీస ఉద్యోగ భద్రత లేకుండా నిజజీవితంలో అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నామన్నారు.

మా శ్రమనే జీవితంగా భరిస్తూ , గత 20 సంవత్సరాల నుండి విద్యా వ్యవస్థకు వెన్నుముకగా పని చేస్తున్నాము అన్నారు. –విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఉద్యోగులందరం విద్యారంగా అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నామని, అయినప్పటికీ మా సమస్యలను ప్రభుత్వం నెరవేర్చడం లేదని, మాలో కొంతమంది ఎటువంటి ప్రయోజనాలు పొందకుండానే అనేకమంది మరణిస్తున్నారన్నారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి అనేకసార్లు మా సమస్యలు నివేదించిన మాకు న్యాయం జరగడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి వెంటనే ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని, వెంటనే విద్యాశాఖలో తమను విల్లినం చేయాలని కోరుకుంటున్నాము అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలి, వెంటనే విద్యాశాఖలో విలీనం చేయాలి, గత 18 %–% 20 సంవత్సరాల నుండి విద్యావ్యవస్థలోని ఉంటూ పనిచేస్తున్న వారందరికి 30 శాతం వెయిటెజ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి ఈ మా యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కామారెడ్డి మండలం ఎస్ జి టి ఫోరం ఉపాధ్యాయులు శ్రీదేవి, రజిత, జ్యోతి, స్రవంతి, విశాఖ, వెంకటేష్, బాలకృష్ణ, శశిధర్, గంగాధర్, కృష్ణారావు, శ్రీకాంత్ తదితరులు మద్దతిస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగుల వెట్టిచాకిని వ్యతిరేకిద్దాం, న్యాయమైన పోరాటాన్ని సమర్థిద్దామని అంశంతో నిరవధిక సమ్మె ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యోగుల వెంట ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సంపత్, కోశాధికారి భాను, జిల్లా మహిళా అధ్యక్షురాలు వాసంతి, శ్రీవాణి, నాయకులు వీణ, శైలజ, కాళిదాసు, దినేష్, శంకర్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు రూ.18 వేలు వేతనం

**సిఐటియు అధ్యక్షురాలు జయలక్ష్మి డిమాండ్**




**టి మీడియా, డిసెంబరు 18,సిరిసిల్ల:** సమస్యల పట్ల రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆశలకు ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్ వేతనం రూ.18000 నిర్ణయం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి అన్నారు. బస్సు జాత బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకుంది. సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద బస్సు జాత బృందానికి పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు స్వాగతం పలికారు అనంతరం సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి గాంధీ చౌక్ మీదుగా పద్మశాలి కళ్యాణ భవనం వరకు పెద్ద ఎత్తున బతుకమ్మ బోనాలతో ఆశ వర్కర్లు ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం పద్మశాలి కళ్యాణ భవనంలో బహిరంగ సభ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేని మంజుల అధ్యక్షతన జరిగింది. బస్ జాత బృందంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి. జయలక్ష్మి, ఆర్.నీలాదేవి,కోశాధికారి గంగమణి ,ఉపాధ్యక్షులు ఆర్ సాధన, రాష్ట్ర సహాయ కార్యదర్శి సునీత, పద్మ,రాష్ట్ర నాయకురాలు బాలమణి కి ఆశా యూనియన్ జిల్లా కమిటీ విప్లవ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు పి. జయలక్ష్మి మాట్లాడుతూ ఆశ వర్కర్ల, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 15 నుంచి 31 వరకు బస్సు జాత నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్ హెచ్ ఎం పథకం లో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్ పనిచేస్తున్నారు కానీ ప్రభుత్వం ఆశలకు చెల్లించేది పనిని బట్టి పారితోషికం మాత్రమేనని ప్రతిరోజు ఉదయం నుండి రాత్రి వరకు పనిలో ఉండాలని లేకపోతే పారితోషకాలు తగ్గించి రాస్తామని ఆశలను అధికారులు బెదిరిస్తున్నారన్నారు ప్రతి దాంట్లో టార్గెట్స్ పెట్టి ఆశలను ప్రభుత్వం టార్చర్ చేస్తుందని అశాస్త్రీయమైన పద్ధతిలో టిబి , స్పూటం డబ్బాలను ఆశాలతో మోపిస్తున్నారన్నారు ఇంత వెట్టి చాకిరి చేసిన నేటికి రాష్ట్ర ప్రభుత్వం ఆశాలు అడుగుతున్న రూ.18000 ఫిక్స్ వేతనం మాత్రం నిర్ణయం చేయడం లేదని మండిపడ్డారు. కరోనా సందర్భంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి పనిచేసిన ఆశా వర్కర్ల సేవలను డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశా వర్కర్లను గ్లోబల్ హెల్త్ లీడర్లుగా ప్రకటించిందని కానీ ప్రభుత్వం ఆశ వర్కర్ల శ్రమను గుర్తించడం లేదని పారితోషకం లేని అనేక పనులను ఆశలతో రాష్ట్ర ప్రభుత్వం చేపిస్తున్నదన్నారు ఆశా వర్కర్లకు పనికి ప్రతిఫలం లేనందున ఆశలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు తీవ్రమైన పని భారం పెరిగి అనేకమంది ఆశాలు చనిపోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఆశా వర్కర్ల పనిని గుర్తించి పెరిగిన ధరలకు అనుగుణంగా 18000 పెంచి ఫిక్స్ వేతన నిర్ణయించాలని గత టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో 15 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు, ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఆశలకి ఇచ్చిన హామీలు, ఫిబ్రవరి 9, జూలై 30న ఆరోగ్యశాఖ కమిషనర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే రానున్న రెండు రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని అవసరమైతే నిరవధిక సమ్మెకు కూడా వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కోడం రమణ , జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్ , శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ సూరం పద్మ సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ అన్నల్దాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్ , గురజాల శ్రీధర్ , ఆశ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు భారతి , యూనియన్ కార్యదర్శి జయశీల సిఐటియు నాయకులు బిక్షపతి, లక్ష్మణ్ , సంపత్ , పోచమల్లు జిల్లాలోని పి హెచ్ సి ఆశా కార్యకర్తల ప్రతినిధులు, 400 మంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘోర అగ్నిప్రమాదం

**-ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురు మృతి**

**టి మీడియా, డిసెంబరు 18, జమ్ముకశ్మీర్ :** లోని కఠువాలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో ఆరుగురు మరణించగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులంతా ఊపిరాడక మరణించినట్లు వైద్యులు తెలిపారు. బాధితులను మాజీ డిప్యూటీ ఎస్పీ అవ్తార్ క్రిషన్ రైనా కుటుంబసభ్యులుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు దర్యాప్తు ప్రారంభించారు. కఠువా జిల్లాలోని శివ్‌నగర్ ప్రాంతంలో ఉంటున్న క్రిషన్ (81) ఇంట్లో బుధవారం తెల్లవారుజామున 2:30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో ఇంట్లో ఉన్నవారు నిద్రలో ఉన్నారు. మంటలకు ఇళ్లంతా ఒక్కసారిగా దట్టమైన పొగతో నిండిపోయింది. ఆ పొగలకు వారికి ఊపిరాడలేదు. మంటలను గమనించిన స్థానికులు ఆ ఇంటికి చేరుకుని పది మంది బాధితులను కఠువా ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలించారు.

అప్పటికే పది మందిలో ఆరుగురు చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురికి చికిత్స చేయడం ప్రారంభించారు. మృతులంతా పొగను పీల్చి ఊపిరాడక మరణించారని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని వైద్యులు తెలిపారు. వారి శరీరంపై ఎలాంటి కాలిన గాయాలు లేవన్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఏమిటో ఇంకా తెలియరాలేదని చెప్పారు. అయితే మృతుల్లో అవ్తార్ క్రిషన్ రైనా, ఆయన కుమార్తె బరా? రైనా (25), కుమారుడు తకాష్ (3) సహా పలువురు ఉన్నారు. క్రిషన్ రైనా భార్య స్వర్ణ పరిస్థితి విషమంగా ఉంది." అగ్నిప్రమాదం జరిగిన ఇంట్లో రిటైర్డ్ పోలీసు అధికారి కుటుంబం అద్దెకు ఉంటోంది. బుధవారం ఉదయం ఇంట్లో మంటలు చెలరేగి, పొగ కమ్ముకుంది. బహుశా వాళ్లు ఈ పొగవల్ల ఊపిరి ఆడక మరణించి ఉంటారని తెలుస్తోంది. ఈ దుర్ఘటనలో ఆరుగురు మృతి చెందగా, మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది"

**దిగ్భ్రాంతికి గురయ్యాను!**

ఈ ఘటనపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగంతో తాను నిరంతరం టచ్‌లో ఉన్నానని తెలిపారు. ఈ మేరకు ఎక్స్?లో ట్వీట్ చేశారు.

# బీజేపీతో దేశం ముక్కలు

ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో దేశ భవిష్యత్తుకు ప్రమాదం కలిగించే విధానాలను బీజేపీ తీసుకొస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచి ధ్వంసం చేసే కుట్రలకు పూనుకుంటోందని తెలిపారు. మతతత్వ, హిందుత్వ రాజ్యాంగాన్ని తీసుకురావాలని ప్రయత్నం కొనసాగుతోందని తెలిపారు. ప్రజాస్వామిక, లౌకిక, సామాజిక, సమైక్య, సోషలిస్టు విధానాలపై దాడులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులు దోచుకోవడానికి వీలుగా నాలుగు లేబర్ కోడ్ ల తో పాటు మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకువచ్చిందని తెలిపారు. రైతాంగం గిట్టుబాటు ధర చట్టానికి ముందుకు రాని బీజేపీ... రైతాంగ కౌన్సిల్ ద్వారా తిరిగి నల్ల చట్టాలు తెచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. జీఎస్టీ తరహాలో నల్ల చట్టాలు భారం కాబోతున్నాయని, పంట ధర నిర్ణయం రైతాంగం చేతుల్లో లేకుండా పోతుందని హెచ్చరించారు. పనికి ఆహార పథకాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్ర సాగుతుందన్నారు.

బడుగు బలహీన వర్గాల హక్కులు హరించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. భారతీయులను మతాల ఆధారంగా విభజించే కుట్ర బీజేపీ చేస్తోందన్నారు. ఈ దేశంలో ఉండాలంటే హిందువు లేదా హిందువుకు విధేయుడై ఉండాలనే విధానాన్ని ముందుకు తీసుకొస్తోందని తెలిపారు. దేశభక్తి, దేశ సమైక్యతకు కేంద్ర ప్రభుత్వ విధానాల ద్వారా ముప్పు తలెత్తనుందని హెచ్చరించారు. ప్రార్థన మందిరాల పరిరక్షణ చట్టం ను కాదని మసీదులను కూలగొట్టి దేవాలయాలను నిర్మించే సంస్కృతి ముందుకు వస్తోందని తెలిపారు. మైనార్టీ, దళితులపై కక్ష తీర్చుకునే పనికి పూనుకుంటోందన్నారు. యువతకు విద్యా, ఉద్యోగం, వృద్ధులకు పెన్షన్ హక్కులు ఉండాలని కోరారు. రాష్ట్రాలకు జాతీయ ఆదాయంలో 50 శాతం వాటా ఉండాలన్నారు.

# 18 ఏండ్ల తర్వాత పరిటాల రవి హత్య కేసు

**-నిందితులకు బెయిల్**



**టి మీడియా, డిసెంబరు 18,హైదరాబాద్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో సంచలన సృష్టించిన మాజీ మంత్రి, టీడీపీ నేత పరిటాల రవి హత్య కేసులో ఐదుగురు నిందితులకు హైకోర్ట్ బెయిల్ మంజూర్ చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న పండుగ నారాయణరెడ్డి (ఏ–3), రేఖమయ్య (ఏ–4), రంగనాయకులు (ఏ–5), వడ్డే కొండ (ఏ–6), ఓబిరెడ్డి (ఏ–8)లకు.. 18 ఏండ్ల తర్వాత ఏపీ హైకోర్టు బెయిల్‌ను మంజూరు చేసింది. అనంతపురం జిల్లా పెనుకొండలో 2005 జనవరి 24న పరిటాల రవి హత్య జరిగిన విషయం తెలిసిందే. ఈ కేసు అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన మద్దెలచెరువు సూరిని భాను కిరణ్ అనే వ్యక్తి కాల్చి చంపిన విషయం తెలిసిందే. టీడీపీ ఎమ్మెల్యే పరిటాల రవి హత్య కేసులో ప్రధాన నిందితుడు మద్దెలచెరువు సూరి తన కుటుంబంలో ఉన్న అందరిని హత్య చేశాడు అన్న కోపంతో పరిటాల రవి చంపాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే 2005లో పరిటాల రవిని కాల్చి చంపాడు. ఇక పరిటాల రవిని హత్య చేసిన కేసులో జైలు జీవితం గడిపి బెయిల్ మీద బయటకు వచ్చిన సూరిని 2011 జనవరి 4న భాను కిరణ్ కాల్చి చంపాడు. అనంతపురం ఫ్యాక్షన్ పేరు చెప్పగానే ముందుగా గుర్తొచ్చే పేర్లు పరిటాల రవి, మద్దెలచెరువు సూరి, మొద్దు శీను, ఓం ప్రకాశ్, భాను కిరణ్. దీనిపైనే ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ 2010లో రక్త చరిత్ర అనే సినిమా కూడా తీశాడు.